# 36. శిరుతొండ నాయనారు

చోళ దేశంలో తంజావూరు జిల్లాలో తిరుచ్చెంగాట్టంగుడి పేరుతో ఒక గ్రామ ముంది. ఇది తిరుప్పుకలూరుకు 3 కిలోమీటర్ల దూరంలో వుంది. ఆ గ్రామంలో పరంజ్యోతి, అతని భార్య తిరువెంగాడునంగై అను మహాశివభక్తులుండేవారు. వారికి గణపతి ప్రసాదమున శ్రీయాళుడు అనే కుమారుడు కలిగాడు. అతనికి అయిదవ ఏట అక్షరాభ్యాసము చేయించారు. ఆ సమయమునకు మార్గవశమున తిరుజ్ఞానసంబంధనాయనారు గూడ వీరింటికి విచ్చేయుట సంభవించింది. ఆయన బాలుని ఆశీర్వదించి శ్రీయాళుని వృత్తములతో వినితించాడు.

పరంజ్యోతి అశ్వ విద్యయందును, శస్త్ర విద్యయందును, ఆయుర్వేదమునందును మహానిపుణుడు.

పరంజ్యోతి కుటుంబము సేవాధిపతుల కుటుంబము. పరంజ్యోతి - తనే చోళ రాజ్యానికి ప్రధాన సేనాధిపతి. ఒకసారి రాజుగారి ఆదేశము ప్రకారము ఉత్తర దేశపు రాజునొకనితో యుద్ధము చేసి, ఆ రాజును జయించి - ఆ రాజ్యము నుండి అనంత ధన రాశులను, రధగజఅశ్వములను తెచ్చి పరంజ్యోతి చోళరాజు గారికి సమర్పించాడు. రాజు ఈ విజయానికి పరమానంద భరితుడయ్యాడు. రాజునకు పరంజ్యోతి విజయమునకు కారణము - అతనికి శివునిపై గల అనన్య భక్తి కారణమని చెప్పారు. పైగా అతను సాధారణ మానవుడు కాదని గూడ చెప్పారు. రాజు సహజముగా అచంచల శివభక్తుడు. తను ఒక మహా శివభక్తుని యుద్ధమునకు పంపి రుధిర ప్రవాహమునకు కారణభూతుడనైనానని రాజు మిక్కిలి విచారించి పరంజ్యోతిని పిలిచి తన అపరాధమును క్షమింప వేడెను. అనంత ద్రవ్యరాశులను పరంజ్యోతికిచ్చి - మీరు మీ గ్రామమునకు వెళ్లి శివపూజను నిరాఘాటముగా చేసికొనుడు అని చెప్పెను. పరంజ్యోతి అంగీకరించి తన గ్రామమునకు వచ్చి అనన్య భక్తితో శివపూజ చేస్తూ శివభక్తుల సేవలో నిష్ఠాగరిష్టుడుగా కాలము వెళ్లబుచ్చు చుండెను. ప్రతిదినము ఒక శివభక్తునికి భోజనమిడిగాని తాను

భుజించువాడు కాదు. తాను పరమశివుని చిన్ని సేవకుడు (చిరుతొండడు) నని పిలు చుకొనేవాడు.

పరమశివునికి పరంజ్యోతి భక్తి విశేషాలను లోకానికి వెల్లడి చేయాలనిపించింది. ఒకనాడు శివుడు జంగమదేవర వేషముతో పరంజ్యోతి ఇంటికి వచ్చాడు. ఇంటిదాసి " యజమాని ఆరాధనకై జంగముల కొరకు బయటికి వెళ్లినారు. ఇప్పుడే వచ్చెదరు లోనికి రండని" పిలిచింది. జంగమదేవరలోన ప్రవేశించ లేదు. పరంజ్యోతి భార్య వచ్చి "స్వామీ నా భర్త వచ్చుదనుక లోన వేచియుండు" డని పిలిచింది. జంగమ "నేను పురుషులు లేని చోట ఉండను అందుకని మీ భర్త వచ్చుదనుక గణపతి దేవాలయములో అత్తిచెట్టు క్రింద నుండెదను మీ భర్త రాగానే నన్ను పిలువనంపుడు" అని చెప్పి ఆ జంగమ వెళ్లిపో యాడు.

జంగమ వెడలిన కొద్దిసేపటికే పరంజ్యోతి బిక్షకు ఎక్కడా జంగమను పిలుచు టకు కానక - ఇంటికి తిరిగి వచ్చాడు. భార్య ఆగంతకుని జంగమ గూర్చి చెప్పింది. చిరు తొండడు వెంటనే పరుగుని గణపతి ఆలయమున జంగమ దగ్గరకు వెళ్లాడు. తనకు ఎవరూ ఏ జంగమ, బిక్షకు కనిపించలేదు. దేముడు పంపినట్లుగా ఈ జంగమ లభిం చాడు అని మురిసిపోయాడు. జంగమ దేవరను సవినయముగా తన ఇంటికి బిక్షకు ఆహ్వానించాడు. జంగమ దేవర 'మీరేనా పెద్ద చిరుతొంగార్' అని తిరిగి కొంత సందే హిస్తూ - ' మీ ఇంటికి వచ్చుటకు నాకు సమ్మతమే. కాని నాకు కొన్ని నియమములు న్నవి. అవి మీరు తీర్చగలిగినట్లయితే నేను మీ ఇంటికి రాగలను. మీరు ఆ నియమములు నెరవేర్చలేరేమో అని సందేహముగా వున్నది అందుచే నన్ను విడువుడు' అని పలికాడు. తనను పరీక్షించుటకే దేవుడు ఈ జంగమ దేవరను పంపినట్లుగా భావించి నియమ ములను తెలుప కోరినాడు. 'ఆరునెలలకొకసారి నేను పశువును వండించుకొని తినె దను, నేడు ఆ దినము అయినది. మీరు పశువును వండించి పెట్టగలరా?'అని జంగమ దేవర నాయనారును ప్రశ్నించినాడు. నాయనారు అట్లే చేయించెదను అన్నాడు. జం

గమ ' నా అభిప్రాయము మీకవగతమైనట్లు లేదు. పశువునకు జంతువు మనిషి అని రెండర్థాలున్నాయి. జంతువు మనిషి అని నా అభిప్రాయము. పశువు అనగా నాలుగు కాళ్ల జంతువుకాదు. రెండు కాళ్ల నరపశువు'అని చెప్పాడు. 'నియమమింతటితో పూర్తి కాలేదు. ఆ నరపశువు కుటుంబమునకు ఆధారభూతుడై యండాలి. అతనికి అయిదేళ్ల ప్రాయముండాలి. తల్లి పట్టుకొని యుండగా తండ్రి ఆ శరీరాన్ని ముక్కలు చేయాలి. అతను ఆరోగ్యవంతుడై యుండాలి. ఆ మాంసమును చక్కగా వండి నాకు పెట్టాలి. తిను వారిని ఎవరూ తిట్టరాదు, ఈ నియమములను మీరు పాటించగల్గినచో మీ ఇంటికి బిక్షకు వస్తాను' అని జంగమ చెప్పాడు.

పరంజ్యోతి ఈ నిబందనలకు ఒప్పుకున్నాడు. జంగమను తన ఇంటికి బిక్షకు ఆహ్వానించాడు. ఇంటికి వచ్చి పరంజ్యోతి భార్యకు విషయమంతా చెప్పాడు. భార్య అట్టి బాలుడు ఎక్కడ దొరుకును? అనగా 'మన పిల్లవాడే అన్నింటికి తగియున్నా'డని నుడి వాడు.

భార్య ఆనందముతో అంగీకరించి బాలుని బడి నుండి తెప్పించి స్నానము చేయించి పట్టుకొన్నది. పరంజ్యోతి శస్త్ర వైద్యుడగుటచే తేలికగా బాలుని ఖండించాడు. శిరస్సు పనికి రాదని దానికి దాసికిచ్చి భార్య తక్కిన అవయవములనన్నింటిని వండినది. 'ఇందు తల మాంసము కనబడలేదన్నాడు' జంగమ. 'శిరసు పనికిరాదని మానినాను' అని చెప్పింది భార్య. దాసి ' అవి చాలకేమోనని శిరసు గూడ వండినాను' అని శిరసును తెచ్చి వడ్డించింది. జంగమ 'నేను తోడు లేకుండా భోజనము చేయన' న్నాడు. 'ఇవ్వాళ గ్రామమంతా వెదికినా ఒక్క జంగమ దేవర కన్పడలేదు'అన్నాడు పరంజ్యోతి. 'అలా అయితే మీరే తోడుగా నాతో భోజనము చేయుడు'అని పరంజ్యోతిని ఉద్దేశించి జంగమ అన్నాడు. పరంజ్యోతి తోడు కూర్చున్నాడు. 'మీ కుమారుని తీసికొనిరండి' అతను గూడ మాతో భోజనము చేయును అని జంగమ అన్నాడు. 'వాడు వచ్చుటకు ఇప్పుడు వీలుగా లేదు' అనగా - 'వీధిలోనికి బోయి రమ్మని పిలువుడు' అని జంగమ సలహా ఇచ్చాడు.

చేయునది లేక తల్లి 'శ్రీయాళా' జంగమదేవర నీతో భోజనము చేయదలిచారు రమ్ము' అని బిగ్గరగా పిలిచినది. శ్రీయాళుడు పరుగున వచ్చాడు. తల్లి పిల్లవానిని పరంజ్యోతి దెసకు తెచ్చింది. పరంజ్యోతి ఆనందముతో 'జంగమ దేవర! సెలవైనది భోజనమునకుప క్రమింపుడు' అన్నాడు. జంగమ దేవర మాయమవుతున్నాడు. వడ్డించిన మాంసము గూడ మాయమైపోయింది.

పరంజ్యోతికి జరిగిన దానికి ఆశ్చర్యమేసింది. కుమారుడు మరల బ్రదికినందుకు ఆనందమైనది. కాని జంగమదేవర భుజింపకుండ అదృశ్యడైనందుకు విచారము కల్గి నది.

ఆ క్షణంలో పార్వతీపరమేశ్వరులు వృషభారూఢుడై ఆకాశమున దర్శనమొసగి పరంజ్యోతిని, అతని ధర్మపత్నిని, శ్రీయాళుని, దాసిని గూడ కైలాసానికి గొనిపోయారు.